


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 13 మార్చి 2025 12 పేజీలు


### 10 వ తరగతిలో

# మంచి ఫలితాలు సాధించాలి

**- అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




విద్యార్థులు శ్రద్ధతో చదివి పదవ తరగతిలో మంచి ఫలి తాలు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యార్థులకు సూచించారు. బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 700 మంది పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థ సేవలు అభినందనీ యమని అన్నారు. సమయాభావం వల్ల పదో తరగతి విద్యార్థులు ఇంటి నుండి ఏమీ తినకుండా పాఠశాలకు వస్తారని, ఈ అల్పాహారం తీసుకోవడం వల్ల వారు చదువుపై ఎక్కువ శ్రద్ధ పెట్టే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం వల్ల తల్లిదండ్రులకు నమ్మకం (మిగతా 2లో)



### అర్హులందరూ ఎల్ఆర్ఎస్‌ను

# సద్వినియోగం చేసుకోవాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య తంగళ్ళపల్లి**



జిల్లాలోని అర్హులందరూ ఎల్ ఆర్ ఎస్ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రజాపాలన కౌంటర్‌ను పరిశీలించి,ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి?వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీ ఫైబర్ సర్వర్ రూం ను పరిశీలించి,మండలంలో ఇంటి,ఇతర పన్నుల వసూలు పై ఆరా తీశారు. మండలంలో భూముల క్రమబద్ధీకరణకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి ?వాటి లో ఎన్ని అప్రూవ్ అయ్యాయని ఎంపీడీఓ లక్ష్మీనారాయణను ఆరా తీయగా, మొత్తం 2893 దరఖాస్తులు అప్రూవ్ అయ్యాయని కలెక్టర్ దృష్టికి ఎంపీడీఓ తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం కలిపించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారులకు పిలుపు ఇచ్చారు .ప్రతి దరఖాస్తుదారుడికి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నేరుగా వారు అందుబా టులో లేకపోతే ఫోన్ ద్వారా సంప్రదించాలని అధికా రులు, సిబ్బంది సూచించారు.ఇంటి,ఇతర పన్నులను సకాలంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారా యణ,ఎంపీఓ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ ధరఖాస్తుల

# రుసుము చెల్లింపులు జరిగేలా చూడాలి

**- పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలి**

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

2లో

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



### కమీషనరేట్ పరిధిలో పలు ప్రాంతాలను సందర్శించిన

# కరీంనగర్ పోలీస్ కమిషనర్

**- కమీషనరేట్ పరిధిలో పలు ప్రాంతాలను సందర్శించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్**

**- ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని టౌన్ డివిజన్ లోని పలు ప్రాంతాలను, ప్రధాన కూడళ్ళను బుధ వారం నాడు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపిఎస్ సందర్శించారు. టౌన్ డివిజన్లోని కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ పోలీసు స్టేషన్లలోని పలు సమస్యాత్మక ప్రాంతా లలో పోలీస్ కమిషనర్ పర్యటించారు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలను, ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ (మిగతా 2లో)



### విధుల్లో అసత్వం వద్దు..

# నిత్యం అప్రమత్తంగా ఉండండి...

**-పోలీస్ స్టేషన్‌ను దేవాలయంగా భావించాలి**

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సూర్య-గోదావరిఖని:**



నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది పాత్ర కీలకమని, విధుల్లో అలసత్వం ప్రదర్శించకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ మేరకు(మిగతా 2లో)

# ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుల రుసుము చెల్లింపులు జరిగేలా చూడాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎల్ ఆర్ ఎస్ ధరఖాస్తుల రుసుము చెల్లింపులు జరిగేలా చూడాలని, పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ తన ఛాంబర్ లో అన్ని మండలాల ఎంపిఓ, మున్సిపల్ కమిషనర్ జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి టీ పి ఓ, రాబోయే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులతో జిల్లా కోఆర్డినేటర్స్ అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. అన్ని మండలాల వారీగా ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ పరిధిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను ఒక్కో వార్డులో మూడు దరఖాస్తులను చొప్పున ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రుసుము చెల్లింపు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్క పంచాయతీ లో ప్రతి రోజు 50 దరఖాస్తులు ఎల్ ఆర్ ఎస్ రుసుము చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీఓ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.పదవ తరగతి 2024-25 విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వర్చ్యువల్ (జూమ్) సమావేశం ద్వారా విద్యార్థులతో దిశా నిర్దేశం చేశారు. 2024-25 విద్య సంవత్సరం పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులతో వర్చ్యువల్ (జూమ్) మీటింగ్లో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళన చెందకుండా పదవ తరగతి పరీక్షలను పూర్తి సన్నద్ధ తతో ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని, మంచి ఫలితాలను సాధించాలని వారికి సలహాలను సూచనలను ఇవ్వడం జరిగింది. విద్యార్థులందరూ కలెక్టర్ సూచించిన 'పంచసూత్రాలను' పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో ,డిపిఓ మదన్ మోహన్, జిల్లా విద్యా అధికారి, రాము, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విధుల్లో ఆసత్వం వద్దు.. నిత్యం అప్రమత్తంగా ఉండండి

*(మొదటి పేజీ తరువాయి)*

బుధవారం ఇక్కడి పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన సీపీ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రామగుండం కమిషనరేట్ పరిధిలో చాలా ప్రాంతం పారిశ్రామిక ప్రాంతం అని, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉంటుందని, ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తెలుసుకుని అక్కడికి బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ సిబ్బంది చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకురావాలని చెప్పుకొచ్చారు. ఆయా పోలీస్ స్టేషన్ లలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఒక టీం గా ఏర్పడి పని చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చునని వివరించారు. క్రమబద్ధంగా, చక్కటి ఫిట్నెస్ తో, క్రమశిక్షణ తో ఎదుటివారికి ఆదర్శంగా పోలీసులు ఉండాలని సూచించారు. మతపరమైన వివక్ష, మత స్వేచ్ఛ లాంటి సమస్యలు ఏర్పడినప్పుడు సంయమనం పాటిస్తూ ఆ సమస్యకు మూలం ఎవరో సాధ్యమైనంత త్వరగా గుర్తించి, కారణాలు తెలుసుకొని వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి పరిస్థితిని చక్క దిద్దాలని చెప్పారు. విధి నిర్వహణలో 24x7 అప్రమత్తంగా ఉండాలని, చిన్న అలసత్వం పెద్ద సమస్యకు దారితీస్తుందనే విషయాన్ని పోలీసు సిబ్బంది ఎప్పుడూ మర్చిపోకూడదని చెప్పారు. నేరాల నియంత్రణ, ప్రాపర్టీ సంబంధిత, ఇతర నేరాల నియంత్రణ లో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ వారి పాత్ర కీలకం అని, డయల్ 100 కాల్ వచ్చినప్పుడు అత్యవసర సమయంలో బాధితులకు వేగవంతమైన స్పందన ఇవ్వాలని, తక్కువ సమయంలోనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించాలని, సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలని సీపీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో పనిచేసే పోలీసు అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ ను దేవాలయంగా భావించి సమస్యలపై వచ్చే ప్రజలకు చట్ట పరిధిలో వాటికి పరిష్కరించి పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందించి పోలీసు వ్యవస్థకు ఇంకా మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో కమిషనరేట్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తదితరులతో పాటు బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్, వర్టికల్స్ ఇంచార్జ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమీషనరేట్ పరిధిలో పలు ప్రాంతాలను సందర్శించిన

# కరీంనగర్ పోలీస్ కమిషనర్

*(మొదటి పేజీ తరువాయి)*

క్రమబద్దీకరణకు ట్రాఫిక్ పోలీసులు తీసుకున్న చర్యలను పర్యవేక్షించారు. కమిషనరేట్ లో ప్రధాన రహదారులను సందర్శించారు. పోలీసు స్టేషన్ ల పరిధులను చూసారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ వెంట టౌన్ డివిజన్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి స్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రమేష్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ బోర్డ్ పరీక్షలు జరుగుతున్నందున పలు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్షలు జరిగే తీరును ఆయన పరిశీలించారు.అనంతరం కరీంనగర్ బస్టాండ్ ను సందర్శించారు. ఆర్టీసీ అధికారులతో సమావేశమయ్యారు. బస్టాండ్ ఆవరణలో గల సీసీ కెమెరాలు ఏర్పాటు వాటి పనితీరును గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ తో పాటు టౌన్ డివిజన్ ఏసిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి యాదగిరి స్వామి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ %అఆ% రమేష్ లతోపాటు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగ ప్రకటన నియామకం వెంటనే నిలిపివేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ /చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ కొరకు కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగ ప్రకటన నియామకం పై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య కు అధికారులు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థలో విభాగ అధిపతులుగా, సర్వీస్ లేని బయటి వ్యక్తులను నియమించడం సరి అయినది కాదని అభిప్రాయపడ్డారు. సింగరేణి సంస్థ అన్ని కష్ట సమయాల్లో , అలాగే ఇటీవల "కరోన మహమ్మారి తో పోరాడే సమయాలలో కంపెనీ మార్గదర్శకత్వంలో, అద్భుతంగా పని చేసి, ఆ క్రమంలో కొంతమంది అధికారులు, ఉద్యోగులు కూడా ప్రాణ పాయ స్థితిలోనికి వెళ్లడం మరియు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు. 30 సంవత్సరాలకు పై బడిన అనుభవం కలిగి ఉన్న, సర్వీస్ లో ఉన్న వారిని,



జవాబుదారి తనముతో పనిచేసే వారిని కాకుండా, కొత్త పద్ధతిలో బయట వ్యక్తులను తాత్కాలికముగా నియమించడానికి ప్రయత్నించడం, అంకిత భావంతో పని చేసే అధికారులను నిరుత్సాహ పరిచేసేది గాను , అభద్రతకు గురిచేసేది గా ఉందని అన్నారు. బయట వ్యక్తులకు సంస్థలోని పద్ధతుల అవగాహన, ఇతర విభాగాలతో సమన్వయము కష్టతరం గాను, జవాబు దారి తనం కూడా సర్వీస్ లో ఉన్న అధికారులంతగా ఆశించలేమని, మెడికల్ ఆఫీసర్ లకు సంబంధించి, ఇప్పటికే సంస్థలో స్పెషలిస్ట్ డాక్టర్లు కంపెనీ లో కొనసాగడానికి నిరుత్సాహంగా ఉన్న తరుణంలో, ప్రస్తుత పదోన్నతి అవకాశాలు కూడా నిరాకరిస్తే, ఈ స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత సమస్య మరింత ఇబ్బందిగా మారుతుందని అన్నారు. అందువలన ఇటీవల విడుదల చేసిన తాత్కాలిక ఉద్యోగుల భర్తీ ప్రకటనను ఉపసంహరించుకోవాలని, అధికారులందరూ పునరుత్సాహముతో పని చేసే పరిస్థితిని కల్పించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ సింగరేణి బ్రాంచ్ జనరల్ సెక్రటరి పెది నర్సింహులు, ఆర్జీ-2 ఏరియా ప్రెసిడెంట్ ఎస్.మధుసూదన్, సెక్రటరీ చంద్రశేఖర్, నరేష్, జనార్ధన్, సుగుణాకర్, రామకృష్ణ, నితిన్, సంజీవ్, ఇతర అధికారులు,, తదితరులు పాల్గొన్నారు.

# 10 వ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పెరిగిందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలోనూ ఈ సేవలు విస్తరింప చేయాలని సేవాసమితి సభ్యులను కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ అల్పాహారం తిన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రాజేందర్, బాలాజీ సేవా సమితి అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య తంగళ్లపల్లి**



రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగు ణంగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్లలోని టీజీఆర్ఎస్ (గర్ల్స్) విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు రాగి జావ ఇస్తుండగా పరిశీలి ంచారు.మెనూ ప్రకారం ఈ రోజు ఏ ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారని ప్రిన్సిపాల్ రాధను ఆరా తీయగా,బగారా అన్నం,ఆలు గడ్డ కూర, టమాటా,ఉడికించిన గుడ్డు సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ,ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.

# పరిసరాలు శుభ్రంగా ఉండాలి

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి మండలం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ,ఇతర రిజిస్టర్లు పరిశీలిం చారు. మందులు ఇచ్చే గది,ల్యాబ్ తనిఖీ చేసి, మందులు, వ్యాక్సిన్ ల పై ఆరా తీశారు. ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యులు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ దవాఖానలోనే ప్రసవాలు అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఆసుపత్రి పరిసరాలు శు భ్రంగా ఉండాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వైద్యురాలు చంద్రికా రెడ్డి,సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దివ్యాంగ విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అలీం కో సంస్థ సహకారంతో, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని భవిత కేంద్రాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ముఖరం పురాలోని భవిత కేంద్రంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దివ్యాంగ విద్యార్థులకు సహాయపకరణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని భవిత కేంద్రాలలో దివ్యాంగుల ఆలనా పాలన చూస్తున్న సిబ్బంది సేవలు గొప్పవని కొనియాడారు. 108 మంది పిల్లలకు సహాయ ఉపకరణాలు అవసరంగా గుర్తించి, కాలిపర్, వీల్ చైర్, ట్రై సైకిల్ వంటి ఉపకరణాలు అందజేశామని తెలిపారు. భవిత కేంద్రాల్లో దివ్యాంగుల కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. భవిత సిబ్బందికి కేంద్రంలోఏలాంటి అవసరం ఉన్నా తమను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, అలీమ్ కో సంస్థ ప్రతినిధులు, భవిత కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.







# కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూపించాలి

- బిఆర్ఎస్ ప్రభుత్వం లోని అభివృద్ధి - గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంది?
- బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పేందుకు మేము సిద్ధం
- కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాలు విసిరినా చల్మెడ
- ఆయన నివాసంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్



**సూర్య వేములవాడ**

బిఆర్ఎస్ ప్రభుత్వంలోని వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు.గత పదేళ్ళలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, గత 15నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృధి పనులను తెలపాలని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు కాంగ్రెస్ నాయకులకు సవాలు విసిరారు. బుధవారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విలేకరులకు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సాయంతో నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా వివరించారు. ఈ సంద ర్భంగా చల్మెడ మాట్లాడుతూ గత 50ఏండ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చరిత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని మండిపడ్డారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాట అయ్యాకే, బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం చేపట్టాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో జిల్లాలోని అప్పర్ మానేర్, మిడ్ మానేర్, లోయర్ మానర్ లను పునరుద్ధరించి ఒక్క ప్రాజెక్టు కింద లక్ష ఎకరాల నీరు అందించేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 40కిలోమీటర్ల మానేర్, 27కిలో మీటర్ల మూలవాగులపై 24చెక్ డ్యాంలు కట్టి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు గుర్తు చేశారు. 2006లో ప్రారంభమైన మిడ్ మానేర్ ను కాంగ్రెస్ పార్టీ పెండింగ్ లో పెడితే కేసీఆర్ నాయకత్వంలో రూ.1500కోట్ల పైచిలుకు నిధులతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. తమపై అసత్య ప్రచారాలు మానుకొని నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి రంగంలోని కలికోట సూరమ్మ చెరువు, మల్కపేట రిజర్వాయర్, అప్పర్ మానేర్ ల పెండింగ్ పనుల్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజన్న ఆలయ అభివృద్ధి చేయాలని, మిడ్ మానేర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నికి, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లను కోరుతున్నట్లు తెలిపారు. చిల్లర రాజకీయాలు, బి.ఆర్.ఎస్ ను బదనం చేసే పనులు మానుకొని ప్రజల త్రాగు నీరు, సాగునీటి సమస్యలు తీర్చితే తామే కాంగ్రె స్ నాయకులకు ఘనంగా సన్మానం చేస్తామని తేల్చి చెప్పారు. చెప్పిన పనులన్నీ కాగితాలకే పరిమితం చేయకుండా పూర్తి చేసేలా శ్వేత పత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. పనులన్నీ చేయకపోతే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల్లోకి వెళ్లి వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రశ్నించేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, తుల ఉమా, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ మాధవి, నిమ్మచెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు, ఆకుల గంగారం, స్వరూప,సత్తిరెడ్డి, చిలక పెంటయ్య, గోసుల రవి సంధ్యారావు, జ్యోతి,కటకం మల్లేశం తోపాటు తదితరులు ఉన్నారు.




## 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేసే వరకు భారతీయ జనతా పార్టీ పోరాటం ఆగదు

- బిజెపి నాయకులు
- రైతులతో కలిసి మండల తాసిల్దార్ రాయిని చెరువు నీళ్లతో నింపాలని వినతి పత్రం



**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో బిజేపి పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో రైతులు బిజేపి నాయకులతో కలిసి తాసిల్దార్ మారుతి రెడ్డికి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టను కట్టి 9వ ప్యాకేజి పనులను పూర్తి చేయకుండా 11వ ప్యాకేజీకు నిధులను తీసుకపోయిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వాని దని మండిపడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 9వ ప్యాకేజీ పనులను పూర్తిచేసే వరకు పోరాటం ఆగదని అన్నారు. వీర్నపల్లి మండలం ఉమ్మడి మద్దిమల్ల గ్రామంలో 9వ ప్యాకేజీ పనులు పూర్తికాక రాయిని చెరువు ఎండిపోవడంతో ఆయకట్టు యాసంగి పంట పొలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని పేర్కొన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టును కట్టామని గొప్పలు చెప్పుకునే షాడో సీఎంగా పనిచేసిన స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఒక్కసారి ఎండిపోయిన రాయిని చెరువును సందర్శించాలన్నారు. రైతులకు సాగునీరు అందించి దాహార్తి తీర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుని కట్టలేదని మా నీళ్లను సిద్దిపేటకు తరలించేందుకే ప్రాజెక్టులు కట్టారని మండి పడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిరిసిల్ల జిల్లా రైతాంగానికి న్యాయం చేయడానికి ప్రాజెక్టులు ఉపయోగపడడం లేదన్నారు. మల్కపేట రిజర్వా యర్ నుంచి రాయిని చెరువుకు రావలసిన పైప్లైన్ పనులను కంచర్ల అటవీ ప్రాంతంలో ఎందుకు నిలిపివేశారని ప్రశ్నించారు. రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే గతంలోనే పెండింగ్ పనులను ఎందుకు పూర్తి చేయలేదని, రాయిని చెరువు భూములు మీ నాయకులకు సంబం ధించినవని పనులను ఆపారా అని ఎమ్మెల్యే కేటీఆర్ కు సవాల్ విసిరారు. రాయిని చెరువు నింపితే మండలంలోని అన్ని గ్రామాల్లో పంట పొలాలు సస్యశ్యామలమవుతాయన్నారు. పిసిసి అధ్యక్ష హోదాలో ఎల్లారెడ్డిపేటకు వచ్చిన రేవంత్ రెడ్డి 9వ ప్యాకేజి పనులు పూర్తి చేస్తా మన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం మీద ఐదు నెలలు గడుస్తున్నా పనులు ఎందుకు పూర్తి చేయడం లేదన్నారు. 9వ ప్యాకేజీ పనులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పూర్తి చేయకపోతే రాబోయే కాలంలో రైతులతో కలిసి భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్ర మంలో బిజెపి సీనియర్ నాయకులు బండారి మహేష్, పోతారం నరేష్, బానోత్ శ్రీనివాస్, మాదుగుల లింబాద్రి, కమటం రవి, బానోత్ తిరుపతి ,బోద వెంకటేష్, ప్రవీణ్, రాజు, మామిండ్ల మోహన్, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడంలో పది కీలకం

- జిందం కళ చక్రపాణి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్ర మంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులను పెన్నులను మున్సిపల్ మాజీ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి పంపిణీ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వ హించనున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 10వ తరగతి విద్యార్థిని విద్యా ర్థులకు పరీక్ష ప్యాడ్‌లను, పెన్నులను అందించరు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లా డుతూ పదవ తరగతి పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలను సాధించాలని జీవితంలో విద్యార్థులు ఏర్పరచుకున్న లక్ష్యాలను చేరుకోవడంలో పదవ తరగతి ఎంతో కీలకమైనదని ఈ సమయంలో చదువు పట్ల ఎవ్వరు అశ్రద్ధ చేయరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు గెంట్యాల శ్రీనివాస్, గడ్డం లతా భాస్కర్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీష్, జిల్లా అధ్యక్షులు మానాల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వరిని పరిశీలించిన వ్యవసాయాధికారిణి జయ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం వన్‌పల్లిలో బుధ వారం మండల వ్యవసాయ అధికా రిణి జయ పర్యటిం చారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని వరిని ఆమె పరిశీలించారు. యాసంగి సీజన్లో వరి పంటలో అక్కడక్కడ మోగి పురుగు, ఇతర చీడపురుగులను నుంచి పంట లను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ఏఈవో రమణారావు, మండల నాయకులు దేవేందర్ రెడ్డి, రైతులు ఉన్నారు.

## యాసంగిలో ఆరుతడి పంటల దృష్టి సారించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి అప్జల్ బేగం

**సూర్య రుద్రంగి**



యాసంగిలో రైతులు ఆరుతడి పంటల దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి అప్జల్ బేగం అన్నారు. బుధవారం రుద్రంగి మండలంలోని పంటలను జిల్లా వ్యవసాయ అధికారి అప్జల్ బేగం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో ముందస్తుగా వరి పంటను నాటుకున్నట్లైతే వరిలో ఆఖరి దశలో నీటి ఎద్దడి నుండి కాపాడుకొని అధిక లాభాలు పొందవచ్చున్నారు. ఆరుతడి పంటలు పండిస్తూ అధిక లాభాలు పొందుతున్న మానాల గ్రామానికి చెందిన రైతు జక్కు మహేష్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రైతులు వరికి ప్రత్యామ్నా యంగా ఆరుతడి పంటలు సాగు చేసుకొని తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలు సాగు చేయవచ్చని సూచించారు. ఆరుతడి పంటలలో డ్రిప్, స్ప్రింక్లర్లని ఉపయోగించి నీటి వృధాను తగ్గించి రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ దుర్గరాజు, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, విస్తరణ అధికారులు జ్యోతి, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## ఒక్క పొయ్యి,ఒక్క మీటర్ విధానాన్ని రద్దు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పెద్ద కుటుంబాల అవసరాలరీత్యా పెట్టుకున్న మీటర్లను తొలగించవద్దని, ఒక్క పొయ్యి,ఒక్క మీటర్ విధానాన్ని రద్దు చేయాలని సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి నాయకులు డిమాండ్ చేశారు.సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంస్థ సెస్ కార్యాలయం ఎదుట సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.మల్టిపుల్ మీటర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాం డ్ చేశారు. అనంతరం సెస్ ఎండికి వినతిపత్రం ఇచ్చారు.ఒక పొయ్యికి ఒక్క మీటరు విధానం వల్ల అదనపు మీటర్ కు పది రూపాయల చొప్పున బిల్లులు వస్తున్నాయని దీనివల్ల నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల
గురువారం 13 మార్చి 2025 4


## మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి

### - గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్ అన్నారు. బుధవారం జగిత్యాల మండల కేంద్రం లో ఐకెపి కార్యలయంలో మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మహిళలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని,మహిళ సంఘాలకు ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ఆర్.టి.సి.బస్సులు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, లోను బీమా, పలు ఎంటర్ ప్రెన్యూర్ యూనిట్లు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులుగా, ఏకరూప దుస్తుల తయారీ,కొనుగోలు కేంద్రాలు,వడ్డీ లేని రుణాలు ఇంకా పలు పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడం జరుగుతుందని అన్నారు. ఇటువంటి ప్రోత్సాహకాలు అందుకొని మహిళలు మంచి మంచి విజయాలు సాధించి ఆదర్శంగా నిలవాలని అన్నారు.ఎపిడి చరణ్ దాస్ మాట్లాడుతు బ్యాంక్ లింకేజీ,స్త్రీనిధి రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని,మంచి మంచి ఆదయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.అంతకు ముందు రూరల్ అర్బన్ మండలాల అన్నపూర్ణ,అక్షర మండల సమాఖ్యల సర్వసాభ్య సమావేశం నిర్వహించి నూతన పాలక వర్గ సభ్యులను గ్రామ సమాఖ్య సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.డిపియం మానిక్ రెడ్డి,మండల ఎపియం వి.గంగాధర్, డియంజి దేవయ్య, సి.సి.లు పి.గంగారాం, రవీందర్, మరియా, విధ్యాసాగర్,సిబ్బంది పద్మ,రెండు మండలాల్లోని అన్ని గ్రామల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు తదితరులు హాజరయ్యారు.

## పంచాయితీ బిల్లులను త్వరగతిన విడుదల చేయాలి, మహాప్రభూ.....

### - మాజీ సర్పంచుల ఆవేదన

**సూర్య కోరుట్ల రూరల్**



ఈ నెలలోపుగా మాజీ సర్పంచులు అభివృద్ధి నిమిత్తం పెట్టిన పెండింగ్ బిల్లులను త్వరగతిన విడుదల చేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి మా ఆవేదన అర్థం చేసుకొని పెండింగ్ బిల్లులు విడుదల చెయ్యాలని, చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష కైనా వెనుకడం మాజీ సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పదిహేను నెలలు గడుస్తున్న ఇలాంటి ప్రయోజనం లేదని మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పలుమార్లు మంత్రులకు ముఖ్యమంత్రి సైతం మాగోడు విన్నవించుకున్న స్పందన మాత్రం కరువైందని మమ్ములను పట్టించు కునే నాధుడే లేదని కోరుట్ల మండల ఫోరం ప్రధాన కార్య దర్శి మన తడుపుల అంజయ్య అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బేసిజాలకు పోకుం డా మాకు రావాల్సిన నిధులను అన్ని విడుదల చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మళ్లీ ముందస్తు అరెస్ట్ చేస్తూ మమ్ముల్ని అనగ దొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమో మీరే ఆలోచన చేయాలని, పెద్ద పెద్ద కాంట్రాక్టర్లకు వేల కోట్లు మంజూరు చేస్తూ విడుదల చేస్తున్న నిధులు కేవలం ఆరు వందల కోట్ల కోసం రాష్ట్రంలో ఉన్న మాజీ సర్పంచుల నిధుల విడుదల చేయడంలో జాప్యం ఎందుకు జరుగుతుందో తెలియడం లేదని, ఎన్నో వయ ప్రయాసలకు వచ్చి సిసి రోడ్లు, డ్రైనేజీలు, అలాగే పారిశుద్ధం, అలాగే నర్సరీలు చెట్ల పెంపకం, ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అప్పులు తీసుకొచ్చి పెట్టిన మాకు తిప్పలు తప్పడం లేదు. ముఖ్యమంత్రి అలాగే పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క ఆలోచన చేసి ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఈ మార్చిలోపే చెక్కులను విడుదల చేయ్యాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచ్ల అందరం ఆమరణ దీక్షకు కూడా వెనకాడబోమని స్పష్టం చేశారు. ఈ యొక్క నెలలోనే ఈ బిల్లులు రాకుంటే ప్రాసెస్ అంతా మళ్ళీ వెనక్కి వెళ్లి చెక్కులు అన్నీ కూడా రిజనరేటర్ చేయవలసిన అవసరం ఉంటుందని తెలిపారు.

## మాజీ సర్పంచ్ల అరెస్ట్

**సూర్య వెల్గటూర్**



మాజీ సర్పంచ్ల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్ల కుండా మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచ్లను బుధవారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ తమకు రావాల్సిన బిల్లులు స్థానిక సంస్థల ఎన్నికల లోపు చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పు చేసి లక్షల రూపాయ లు వెచ్చించి గ్రామాల అభివృద్ధికి కృషి చేశామన్నారు. సర్పంచ్ల పదవి కాలం సంవత్సరకాలం పూర్తైనా బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర నాయకత్వం పిలువు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పోలీసులు అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ సర్పంచ్ లు బోడకుంటి రమేష్,బాలసాని రవి, చల్లూరి రామచంద్రం గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడా పోటీలు ప్రారంభం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఇటిక్యాల స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాయికల్ మండల క్రికెట్ సీజన్ 4 టోర్నమెంట్ బుధవారం మాజీ ఎంపీపీ కాటి పెల్లి గంగారెడ్డి టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా గంగారెడ్డి మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుండాలని, టోర్నమెంటుకు సహకరించిన దాతలు అందరికీ ధన్య వాదములు అన్నారు.ఈ టోర్నమెంట్ కు విన్నర్ రన్నర్ కు దాతలుగా నిలిచిన కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ కు దాతలుగా వేల్పుల లక్ష్మణ్, హరీష్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ కాటిపల్లి నారాయణరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్,కల్లెడ వేణు,ఆర్గనైజర్లుగా గోపిడి రాజు,జావుడం రాకేష్,మంత్రి వినయ్,పెంఢం చంద్రశేఖర్, రాయికల్ మండల క్రికెట్ టీమ్స్, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలి

### - అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రుణ లక్ష్యాలను సాధించేందు కు బ్యాంకర్లు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో బుధవారం జిల్లా సమన్వయ కమిటీ డిసెంబర్ త్రైమాసిక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని అలాగే ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదని ఆమె అన్నారు. గత త్రైమాసికంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా జరిగిన పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్డిఓ పృథ్వీ, వివిధ శాఖల అధికారులు రాజ్ కుమార్, డాక్టర్ బి నరేష్, డాక్టర్ కిషోర్, బ్యాంకుల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ ఫలితాల్లో సత్తా చాటిన యువతి

**సూర్య పెగడపల్లి**



ప్రయత్నం లోపం లేకుండా ప్రయత్నిస్తే విజయం వరించి అవుతుందని, మొదటి ప్రయత్నంలోనే విద్యా కుసుమం గ్రూప్ వన్ ఫలితాల్లో యువతి సత్తా చాటింది. మండలంలోని బతికేపల్లి గ్రామానికి చెందిన గాలిపెల్లి రాజమౌళి అనూష దంపతుల పెద్ద కూతురు గాలిపెల్లి స్నేహ నిన్న ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో ఆరువందల మార్కులకు గాను 517 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 485 ర్యాంక్ సాధించి ప్రతిభను చాటుకుంది. స్నేహ ఛార్టర్డ్ అకౌంటెంట్ పూర్తి చేసుకుని ఇన్ కమ్ టాక్స్ విభాగంలో ఉద్యోగం నిర్వహిస్తూ గ్రూప్ వన్కి సన్నద్ధం అయి మొదటి ప్రయత్నంలోనే సత్తా చాటింది. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెడుతూ పెద్ద కూతురు స్నేహ తొలి ప్రయత్నంలోనే గ్రూప్లో సత్తా చాటగా రెండో కుమార్తె ఎం సి ఎ పూర్తి చేసి సాఫ్ట్వేర్ జాబ్ చేస్తుంది. తల్లిదండ్రుల కష్టాన్ని వృధా కాకుండా తొలి ప్రయత్నంలోనే సత్తా చాటి, యువతి యువకులకు ఆదర్శంగా నిలిచిన, స్నేహను గ్రామస్థులు అభినందించారు.

## గీత కార్మికునికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రా నికి చెందిన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ బుధ వారం తాటి చెట్టు ఎక్కి ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి కిందపడి గాయాలు కాగా శ్రీనివాస్ గౌడ్ ను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మెల్యే డా.సంజ య్ కుమార్ పరామర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నరు. గాయపడ్డ శ్రీనివాస్ గౌడ్కు నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సంబంధిత వైద్యులకు సూచించారు.ఎక్సైజ్ అధికారులతో మాట్లాడి ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్ చంద్రయ్య,బీర్ పూర్ మండల కేంద్రానికి చెందిన కట్లకుంట తిరుపతి అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారివెంట బీర్ పూర్ మండల నాయకులు నారపాక రమేష్,జక్కినపెల్లి శ్రీనివాసరావు,మాజీ ఉప సర్పంచ్ హరీష్,మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్, గంగధరి సతీష్ ఉన్నారు.

## సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత

### - యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ హెడ్ అరుణ సవిత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సామాజిక సేవ మనందరి కనీస బాధ్యత అని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రీజనల్ హెడ్ అరుణ సవిత అన్నారు.యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యతలో భాగంగా జగిత్యాలలోని వివిధ మహిళా, ఎస్సీ హాస్టళ్లకు 5 శుద్ధ జల తాగునీటి ఫిల్టర్స్ అందజేసింది. ఈ కార్యక్రమానికి యూనియన్ బ్యాంక్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ అధికారి అరుణ సవిత హాజరై, వాటర్ డిస్పెన్సర్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అధిగమించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే సమాజంలోని పౌరులు వ్యక్తిగత అభివృద్ధే కాదు సామాజిక సేవలో మన వంతు కర్తవ్యం నిర్వహించినప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని తద్వారా మన జీవితానికి ఒక సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ అభివృద్ధి అధికారి రాజ్ కుమార్, ఎల్డీఎం రాం కుమార్, యూబీఐ వివిధ శాఖల మేనేజర్లు ఎఫ్ఎల్సీ కౌన్సిలర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## - సిసి కెమెరాలపై అవగాహన - మంథని సిఐ బి. రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని సిఐ బి.రాజు అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రామగిరి ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ ఆధ్వర్యంలో బేగంపేట గ్రామంలో ప్రజలకు డయల్ -100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సిసి కెమెరాల ఉపయోగాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని సీఐ రాజు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న శాంతి భద్రతల గురించి తెలుసుకుని మాట్లాడుతూ ప్రజలకు అత్యవసర సమయంలో పోలీస్ సహాయం పొందాలని భావించినప్పుడు డయల్ -100కు కాల్ చేయాలని, దగ్గరలో ఉన్న బ్లూ-కోట్స్ సిబ్బంది నిమిషాల వ్యవధిలోని వచ్చి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా అత్యవసర సమయంలో పోలీస్ డయల్-100ను ఉపయోగించుకోవాలని



సూచించారు. వాహన దారులు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, చిన్న చిన్న రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోయి కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అన్నారు. హెల్మెట్ లేకుండా, డ్రైవింగ్ లైసెన్స్ మరియు రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్, మైనర్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. నేర చెదనకు, నేర నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడే సీసీ కెమెరాలను కాలనీలలో ఏర్పాటు చేసుకునేందుకు కాలనీవాసులు ముందుకు రావాలని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 కు సమాచారం అందించి నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సి ఆర్ పి) లో ఫిర్యాదు చేయాలని,సోషల్ మీడియా (ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం) ద్వారా అడ్వటైజ్మెంట్, ఇన్వెస్ట్మెంట్ స్కీమ్స్ చూసి సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు అని అన్నారు. రుణ మాఫీ పేరుతో సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు స్పందించవద్దని, ఏవైనా తక్కువ రేట్లకు వస్తాయంటే నమ్మి మోస పోవద్దని, బ్యాంకుల నుంచి గానీ, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ నుండి అని గాని ఫోన్ చేసి మొబైల్ ఓటీపీ అడిగితే చెప్పవద్దని, బ్యాంకు వారు ఎప్పుడు ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడగరు అనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత గంజాయి, మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన భవిష్యత్తు ను నాశనం చేసుకోవద్దు అని, వాటికి అలవాటు పడిన యువత డబ్బు కోసం నేరాల వైపు వెళ్ళి విలువైన భవిష్యత్తును నాశనం చేసు కుంటున్నారని, గ్రామంలో ఎవరైనా గంజా, ఇతర మాదక ద్రవ్యాలు వాడుతున్న, సరఫరా చేస్తున్నట్లు గుర్తించిన పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పురుషోత్తమ దివ్య,సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చి కలవమని చెప్పు అని మతలవు పంపించారు కదా దాని అర్థం ఏంటి?

## - మట్టిని నమ్ముకుని బతికేటోళ్లం.. మా పొట్టలు కొట్టకండి - ఇటుక బట్టీ యజమాని ఆడెపు వెంకటేశం

**సూర్య-గోదావరిఖని**

అంతర్గాం మండలం మురుమూర్ గ్రామానికి సంబంధించి గత ఎడాది ఇటుక బట్టీల కోసం తాము ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మట్టిని తీసుకోవడం జరిగిందని, ఈ మట్టి తరలింపు విషయంలో తనను కలవమని చెప్పిన బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి ఎందుకు కలవమని చెప్పారో చెప్పాలని ఇటుక బట్టీ యజమాని ఆడెపు వెంకటేశం డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇక్కడి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎడాది జూన్ మాసంలో తాము మట్టిని తీసుకునేందుకు ఇరిగేషన్ శాఖ ద్వారా పూర్తి అనుమతులు పొందడం జరిగిం దని, అంతేకాకుండా మైనింగ్ ఏడి ద్వారా తమకు వేసిన జరిమానా విషయంలో కోర్టును ఆశ్రయించమని, కోర్టు ఆర్డర్ ప్రకారం జరిమానా కట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అయితే ఈ మట్టి అంశంలో కోట్ల రూపాయల మట్టిని వెలికి తీసారని ఆరోపణలు చేస్తున్న కౌశిక హరి ఎందుకు తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. కౌశిక హరి తనను కలవమని చెప్పడం నూటికి నూరు శాతం నిజమని, అబద్ధం చెప్పాల్సిన



అవసరం తమకు లేదని, ఏ ఉద్దేశంతో తమను కలవమని చెప్పారో స్పష్టత ఇవ్వాలని కోరారు. తాము తీసుకునే మట్టి కేవలం తమ ఇటుక బట్టీలకు మాత్రమే ఉపయోగపడుతుందని, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించిన తర్వాతనే తాము మట్టిని తీసుకోవడం జరుగు తుందని, ఇందులో ఎమ్మెల్యే తన నిజాయితీని నిరూపించుకునే అంశం ఏముందో తమకు అర్థం కావడం లేదని అన్నారు. పదేపదే ఎమ్మెల్యే ను పేరును ప్రస్తావించి, రాజకీయ లాభం పొందేందుకు కౌశికహరి చూస్తున్నారని, దీని ద్వారా తమ ఇట్టుకబట్టిన పై ఆధారపడి జీవి స్తున్న వందలాది మంది కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందనే విషయాన్ని గమనించా లని విజ్ఞప్తి చేశారు. మట్టి దందాలో అక్రమాలు అనే పదాలు వాడడం సరికాదని, ఆ దందా ఏంటో కౌశిక హరి చెప్పాలని, పోనీ అధికారు లకు మట్టి గురించి తెలియకపోతే తానే అధికా రిగా మారి తమకు జరిమానాలు విధిస్తే ఆ జరిమానాలు కూడా కట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నామని వెంకటేశం తెలిపారు. ముర్ మూర్ చెరువు నుంచి తాము సింగరేణి సంస్థలో ఉపయోగించే డంపర్లను పెట్టి మట్టి తీశామంటూ మార్ఫింగ్? చేసిన వీడియోను సోషల్ మీడియా లో పోస్ట్ చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంత రం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించే చర్యలను ఇప్పటికైనా కౌశిక హరి మానుకోవాల ని, అనవసరంగా తమ అంశంలో ఎమ్మెల్యేను తీసుకువచ్చి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని, తమకు వేసి జరిమానా చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెపుతున్నప్పటికీ మళ్లీ మళ్లీ ఆరోపణలు ఎందుకు చేస్తున్నారనే విషయాలను ప్రజలు గమనించాలని వెంకటేశం కోరారు. మట్టిని నమ్ముకుని బతికేటోళ్లం, తమను రోడ్డున పడేసి తమ బతుకులను ఆగం చేయవద్దని, అలా చేస్తే తమ కుటుంబాలకు ఆయనే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఇటుక బట్టిల యజమానులు శ్యామ్, సతీష్, కుమార్, శ్రీకాంత్, రాజు, రవి, మధు, కృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల కోసం ప్రచారం

**సూర్య మంథని**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో 2025-2026 సంవత్సరానికి నూతన అడ్మిషన్ల కొరకు అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. నూతన డిగ్రీ అడ్మిషన్ల కోసం మంథనిలో ఉన్న బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ చేసి కళాశాలలో ఉన్న సౌకర్యాల గురించి, కోర్సుల వివరాల గురించి మరియు ప్రభుత్వ కళాశాలలో చేరి ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కళాశాలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య, కామర్స్ అధ్యాపకులు కృష్ణ, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డా .లక్ష్మీనారాయణ, చరిత్ర అధ్యాపకులు సతీష్ , రాజనీతి శాస్త్ర అధ్యాపకులు అమర్నాథ్,



కంప్యూటర్ అధ్యాపకులు ముకుందం, తెలుగు, ఇంగ్లీష్ అధ్యాపకులు మానస, రజిత, గణిత, ఫిజిక్స్ అధ్యాపకులు ఫర్జన, సహజ, వృక్ష శాస్త్రం అధ్యాపకులు శ్వేత బిందు, జువాలజీ అధ్యాపకులు కృష్ణ మరియు జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డిసిపి కరుణాకర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల పోలీస్ శాఖలో జరిగిన బదిలీలలో భాగంగా పెద్దపల్లి డిసిపి గా బదిలీపై వచ్చిన పి.కరుణాకర్ బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. 2010లో గ్రూప్ వన్ అధికారిగా పోలీస్ శాఖలో చేరి నాన్ కేడర్ ఎస్పీగా పదోన్నతి పొంది వరంగల్ డిస్ట్రిక్ట్ జోన్ డిసిపిగా, భూపాలపల్లి ఎస్పీగా, రాచకొండ ఎస్ బి డీసీపీగా పని చేశారు.

## సిసి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన మంత్రికి కృతజ్ఞతలు

**- మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని రత్నాపూర్ గ్రామ పంచాయ తీ పరిధిలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణం కు రూ.10 లక్షలు, రామగిరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు రామగిరి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబుకి శాలువా కప్పి బోకే అందించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు ఎల్లవేళలా సహకరిస్తారని తెలిపారు.

## తహసీల్దార్ ముందు బైండోవర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని నాగేపల్లి, బేగంపేట, వకీల్ పల్లి, పన్నూరు గ్రామాల లోని నాటుసారా విక్రయి స్తూ పట్టుబడిన వ్యక్తులను మండల తహసీల్దార్ పి.సుమన్ ముందు బైండోవర్ చేశారు. ఒక సంవత్స రకాలంకి ఒక లక్ష రూపాయల పూచికత్తుతో బైండోవర్ చేయడం జరిగిం ది. నాటు సారా తయారు చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని సూచించారు.

## పనులను పరిశీలించిన ఎంపీడీవో ఎంపీఓ

**సూర్య ఎలిగేడు**



జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలు ప్రకారము తేదీ 10 నుంచి 14 జరుగు తున్న కార్య క్రమంలో భాగంగా 5వ, రోజున ఎలిగేడు మండలం లోని లాలపల్లి, ధూళికట్ట, లోకపేట గ్రామాల్లో జరుగు తున్న పారిశుద్ధ్య, మంచినీటి నిర్వహణ, సిగ్రిగేషన్ షెడ్ నిర్వహణ సంబం ధించిన పనులను, క్రీడా ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు, వేసవి కాలం లో మంచి నీటి సమస్యలు చూడాలని, ఉపాధి హామీ పనులను ఎం పీ డి వో భాస్కర్ రావు, ఎం పీ వో ఆరీఫ్ జరుగుతున్న పనులను పరిశీలించి తగు సూచ నలు సలహాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ కూలీలు తదితరులు జరుగుతున్న కార్యక్రమంలో ఉన్నారు.

## కంపోస్టు ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలి

**- డిఎల్‌పివో వేణు గోపాల్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

సిగ్రిగేషన్ షెడ్డులో నిరంతరం వర్మి కంపోస్టు ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని డి ఎల్ పి వో వేణు గోపాల్ అన్నారు. మండలంలోని పెద్దకల్వలలో ప్రత్యేక పారిశుధ్య పనుల కార్యక్రమంలో భాగంగా బుధవా రం పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక, నర్సరీ, క్రీడా ప్రాంగణా లను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి నిశాంత్, సిబ్బంది ఉన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




ముస్తాబాద్ మండలం సేవాలాల్ తండా గ్రామానికి చెందిన కొంత మందిని కులం పేరుతో దూషించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంజారా సంఘం నాయకులు సిరిసిల్ల డిఎస్పికి ఫిర్యాదు చేశారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బంజారా సంఘం అధ్యక్షుడు గుగులోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ తండాకు చెందిన కొంత మందిని ఇతర కులానికి చెందినవారు కులం పేరుతో దూషించి దాడి చేశారని దీనిపై 20 రోజుల క్రితం స్థానిక ఎస్ఐకి ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా ఫిర్యాదు చేసిన వారిపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు.కులం పేరుతో దూషించి దాడులకు పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని ఈరోజు సిరిసిల్ల డిఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.తమకు న్యాయం జరగకపోతే ఎస్సీ,ఎస్టీ మానవ హక్కులను సంప్రదిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బంజారా సంఘం అధ్యక్షులు గూగులోత్ సురేష్ నాయక్,జిల్లా విజిలెన్స్ ఎస్సీ,ఎస్టీ మెంబర్ అజ్మీరా తిరుపతి నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు బుక్య బిక్షపతి నాయక్,జిల్లా నాయకులు అజ్మీరా రాజు నాయక్,తాజా మాజీ సర్పంచ్ బుక్య శంకర్ నాయక్,లకావత్ నర్సింలు నాయక్,భూక్యా ప్రభు నాయక్,బుక్య సిత్యా నాయక్,మూడవత్ నవీన్ నాయక్,ధరం తోట రవి నాయక్,మూడవత్ నర్సింలు,భూక్య దేవలాల్ నాయక్,తేజావత్ అనిల్ నాయక్, మహిళలు పాల్గొన్నారు.

## తైబజార్ రద్దు చేయాలని కమిషనర్‌కి వినతి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలో తైబజార్ రద్దు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో రోడ్ల వెంబడి చిన్నచిన్న వ్యాపారులు కూరగాయలు,పండ్లు వివిధ రకాల వస్తువులను పెట్టుకొని,ప్రొద్దున నుండి సాయంత్రం వరకు ఎండనక వాననక వ్యాపారం చేసుకొని రైతులు, వ్యాపారులు జీవన సాగిస్తున్నారని తెలిపారు. తై బజార్ అనేది అందరినీ ఇబ్బందులకు గురిచేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని, జగిత్యాలలో తైబజార్ను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో తై బజార్ తీసేయడం జరిగిందని, అదే విధంగా రాయికల్‌లో కూడా తై బజార్ రద్దు చేయాలని కమిషనర్ మనోహర్‌ని కలిసి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమారెడ్డి,నియోజకవర్గ యూత్ కో ఆర్డినేటర్ కొయ్యడి మహిపాల్,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,బత్తిని భూమయ్య, షాకీర్, కడకుంట్ల నరేష్, బత్తిని నాగరాజ్, రాకేష్ నాయక్, బొమ్మ కంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని నందీశ్వర ఫంక్షన్ హాల్లో వైష్ణవి డిగ్రీ కళాశాల యొక్క 2011-2014 సంవత్సరాలకు చెందిన డిగ్రీ విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈ కార్యక్రమంలో ఆ విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు తమకు చదువు చెప్పిన గురువులను బుధవారం శాలువాలు, మెమెంటో లతో సత్కరించి గౌరవించుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. విద్యార్థులు మాట్లాడుతూ తమకు గురువులు చెప్పినటువంటి చదువులు మంచి చెడులు బోధించడం వల్లనే మేము ఇంతటి వృద్ధిలోకి వచ్చాము అన్నారు. ముఖ్య అతిథిగా హాజరు ఐన కళాశాల కరస్పాండెంట్ అయాచితుల జితేందర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు సేవ చేయడమే లక్ష్యంగా తన తండ్రి ఆశయాలను సాధిస్తూ విద్యాసంస్థల నడుపుతూ పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఉద్దేశంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. తమ సంస్థలో చదివినటువంటి విద్యార్థులు ఎందరో అత్యున్నత స్థాయికి వెళ్లి తాసిల్దార్లుగా,కౌన్సిలర్లుగా ,అడ్వకేట్లుగా అభివృద్ధి పథంలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు ఓరగంటి విష్ణు, ఆరేపల్లి శ్రీనివాస్,ముదాం రాజు, అధ్యాపకులు పద్మ,శారద, సీతారాములు, మధు,గంగరాజు, విద్యార్థిని విద్యార్థులుతో పాటు తదితరులు ఉన్నారు.

# మంథని ఎమ్మెల్యేపై కేసు నమోదు చేయాలి

**- ఇసుక లారీల ప్రమాదాలకు మంత్రే బాధ్యత వహించాలి - రెండు రోజుల్లో ఇసుక బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికితివి**

**- 15 నెలలుగా నిర్లక్ష్యం మూలంగానే 35 మంది బలి - మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఇసుక లారీల ద్వారా ప్రమాదాలకు కారకుడైన మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్‌పై కేసు నమోదు చేసి పోలీసులు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. రామగిరి మండలంలోని కల్వచర్లలో ఇసుక లారీ ప్రమాదంలో మృతి చెందిన దొంతుల శ్రీవాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను గెలిచిన తర్వాత రెండు రోజుల్లోనే ఇసుక రవాణాను బంద్ చేయిస్తా అని ప్రగల్భాలు పలికిన మంత్రి పదిహేను నెలలైనా ఎందుకు పట్టించుకోవడం లేదో మంథని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. రెండు రోజుల్లోనే ఇసుక బంద్ చేయిస్తా అని 24 గంటల రవాణాకు తెరలేపి 15 నెలలుగా ఇసుక రవాణా ఆపడంలో మంత్రి నిర్లక్ష్యం మూలంగానే సుమారు 35 మంది బలయ్యారని అందుకు కారణమైన ప్రభుత్వ బాధ్యునిగా దుద్దిల్ల శ్రీధర్‌పై 106 బీఎన్ఎస్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. తాము అధికారంలో ఉండగా ప్రమాదాలు జరిగితే గగ్గోలు పెట్టిన మంత్రి కి రక్తపు మరకలు అంటవద్దని ఇప్పుడు పోలీసులు ఏకంగా ప్రమాద స్థలాన్ని నీళ్లు పోసి కడిగేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. తాము ప్రమాదం జరిగిన సమయంలో బాధితులకు అండగా నిలిచి రూ.30 లక్షల వరకు నష్టపరిహారం ఇప్పించామని ఇప్పుడు మంత్రిగా ఉన్న దుద్దిల్ల శ్రీధర్ మృతుల కుటుంబాల పట్ల అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరిని మానుకుని రూ. 50 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవిందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, శేఖర్, నాయకులు ఆసం తిరుపతి, మల్యాల మోహన్, సైండ్ల సత్యం, రేండ్ల అశోక్, స్వామి, రాము, పోశం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిలువచేసిన పీడీఎస్ బియ్యం స్వాదీనం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలము రామాజీపేట్ గ్రామం లో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా నిలువచేసిన పీడీఎస్ బియ్యం స్వాదీనం చేసుకోవడం జరిగిందనీ సివిల్ సప్లై డిటి వరప్రసాద్,ఎఫ్ ఐ రాజేంద్ర ప్రసాద్,ఆర్ ఐ పద్మయతెలిపారు.ఇట్టి బియ్యాన్ని స్థానిక డీలర్‌కు అప్పగించినట్లు వారు తెలిపారు.

## రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్స్ సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి

**సూర్య పెగడపల్లి**



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్- హైదరాబాద్)కు జాయింట్ సెక్రటరీగా పెగడపల్లి ఎంపీడీవో ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి ఎన్నికయ్యారు. హైదరాబాదులో బుధవారం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికలు జరగగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసరెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక పట్ల మండల పరిషత్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిల్లలకు పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**- జిల్లా సంక్షేమ అధికారి నరేష్**

**సూర్య పెగడపల్లి**



పిల్లలకు సమతుల్య పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా సంక్షేమ అధికారి నరేష్ పేర్కొన్నారు. మండలంలోని రాములపల్లి గ్రామంలో బుధవారం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రంలోని రిజిస్టర్లు, పిల్లలకు అందిస్తున్న ఆహారం తనిఖీ చేసి, గర్భిణీలకు పిల్లలకు పోషక ఆహారాల అందిస్తున్నారా లేదని అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా అధికారి నరేష్ మాట్లాడుతూ వేసవిదృష్ట పిల్లలకు తగు సదుపాయాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి, సూపర్వైజర్లు సుభద్ర, పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలకు ఈ నెల 15 న ఇంటర్వ్యూలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 15 న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూ లు నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పన అధికారిని సత్తమ్మ తెలిపారు. పద్మజ సుజుకి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో గల సర్వీస్ సలహాదారుడు (2), సిల్స్ ఎక్స్యూటివ్ (విమెన్) (1), క్యాషియర్(1), టెక్నీషియన్స్ (1) ఖాళీల భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు.వీటి కోసం కనీసం డిగ్రీ, ఐటిఐ ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. ఇంగ్లీష్ పరిజ్ఞాం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపిక కాబడిన అభ్యర్థులు జగిత్యాలలో పని చేయవలసి ఉంటుందన్నారు. నెలకు 12000-15000రూ,ఇ పి ఎఫ్, ఇఎస్ఐఐ లు కలిపి ఇవ్వబడునన్నారు.అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతి, యువకులు తేది 15 నాడు ఉదయం 10:30 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు జరిగే జాబ్ మేళాకు సంబందిత ధృవ పత్రాలతో హాజరయి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ వెల్లడించారు.

## అగ్నికి ఆహుతైన పశుగ్రాసం

**సూర్య,రాయికల్4**



రాయికల్ పట్టణంలోని శివాలయంకు అతి సమీపంలో ఉన్న ఆవుల పోషణ నిమిత్తం దాతలు అందజేసిన పశుగ్రాసం (గడ్డి కట్టలు) ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయ్యాయి.దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లిందనీ శివసేవకులు తెలిపారు.దాతలు ముందుకు వచ్చి పశుగ్రాసాన్ని అందజేయాలని విజ్ఞప్తి చేశారు.వేసవికాలం సమీపిస్తున్న సమయంలో మరిన్ని అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పట్టణ ప్రజలు భయాందోళన చెందుతున్నారు.అగ్నిమాపక శకటం అందుబాటులోకి తేవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకుల నిరసన

**సూర్య రుద్రంగి**



పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ పూర్తి అయ్యే వరకు గ్రూప్ 1, 2, 3 ఫలితాలను నిలుపుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దయ్యాల నారాయణ మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నుంచి వెలువడిన తీర్పును గౌరవిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఏబీసీడీ వర్గీకరణ సాధించే వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు తర్రె లింగం, సభ్యులు వడ్లూరి పర్శయ్య, దాసరి గంగారాజం, బాబు, మురళి, పెద్దులు, దాసు, గంగారాం, రమేష్, ప్రసాద్, గంగారెడ్డి, తిరుపతి, మల్లయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే యువకుడు.. నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు...

**- రైతు కుటుంబంలో మెరిసిన ఆని ముత్యం... - గ్రూప్ 2 ఫలితాల్లో. రాష్ట్రస్థాయి 235 ర్యాంకుతో గ్రామీణ యువకుడు..**

**- కలల కొలువు సాధించిన వేళ..శబాష్ సంతోష్...!**

**సూర్య గంభీరావుపేట**

చదివిన చదువుకు సార్ధకత ఉండాలన్న కన్నవారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టాలన్న ప్రభుత్వ కొలువు సాధించేవరకు విశ్రమించేదే లేదని పట్టుబట్టాడు ఈ యువకుడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా కష్టపడి చదివి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ కొలవలు సాధించి ఔరా అనిపించాడు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట యువకుడి ఉద్యోగాల సాధన విజయ గాథపై సూర్య అందిస్తున్న ప్రత్యేక కథనం...!

ప్రభుత్వ ఉద్యోగాలకు విపరీతమైన పోటీ ఉన్న ఈ రోజుల్లో.. ఒక ఉద్యోగం సాధించాలంటే ఎంతో కష్టపడాలి. అలాంటిది రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మెతుకు సంతోష్ ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై ఔరా అనిపిస్తున్నాడు. మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన మెతుకు కళావతి– రాములు సాధారణ వ్యవసాయ కుటుంబం. వీరికి ఇద్దరు కుమారులు కాగా పెద్ద కుమారుడు మెతుకు సంతోష్.

**- ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా...**

మల్లారెడ్డిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసిన సంతోష్, ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల జూనియర్ కాలేజీలో ఇంటర్, గాయత్రి డిగ్రీ కాలేజీలో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశాడు. చిన్నప్పటి నుండి ప్రభుత్వ కొలువు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న సంతోష్ , పీజీ తర్వాత తర్వాత సర్కారీ కొలువులపైనే గురి పెట్టాడు..

**- పుస్తకాలతో కుస్తీ పట్టి..**

పీజీ తర్వాత పోటీ పరీక్షలకుసన్నద్ధమవ్వాలని నిర్ణయించుకున్న సంతోష్ పోటీ పరీక్షలకు శిక్షణ నిచ్చే సంస్థలో చేరి, అక్కడి నుంచి విరామం లేకుండా పట్టుదలతో పుస్తకాలతో కుస్తీ పట్టి చదివాడు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో అనేక



ఒడిదుడుకులు, సమస్యలు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగాడు. ప్రభుత్వ ఉద్యోగ వేటలో నిమగ్నమైన సంతోష్ ,ఒకటి రెండు కాదు ఏకంగా వరుసగా నాలుగు ప్రభుత్వ కొలువులు సాధించి ఔరా అనిపించాడు. వరుసగా సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ గా, ఎక్సైజ్ కానిస్టేబుల్, గ్రూప్ 4 లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించాడు. సింగరేణి లో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహించి సమయంలో గ్రూప్ 4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం రావడంతో, సింగరేణి జూనియర్ అసిస్టెంట్ కు రిజైన్ చేసి, సిరిసిల్లలోని ట్రెజరీ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా చేరి, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం విడుదలైన గ్రూప్ 2 ఉద్యోగ నియామకాల్లో రాష్ట్రస్థాయి 235 ర్యాంకుతో గ్రూప్ 2 ఉద్యోగానికీ ఎంపికయ్యాడు.ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించిన సంతోష్ ను గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.

# చొప్పదండి పిఎస్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సీపీ గౌస్ ఆలం

**సూర్య,చొప్పదండి**

చొప్పదండి పోలీస్ స్టేషన్ ను బుధవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐ.పి.ఎస్. తనిఖీ చేసారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు.త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు.విసిబుల్



పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయిం చాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు.పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధు లను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్,రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్ల విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పట ికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ , పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్. ఓ. ఎస్సై అనూష సిబ్బంది పాల్గొన్నారు.

# 'ఖని' లో మహిళలను వేధిస్తున్న ఓ బోర్ల దుకాణం వ్యాపారి.!?

**-ఇదేమిటని ఆ వ్యాపారిని నిలదీసిన ఇద్దరు మహిళలు -ఠాణా కు చేరిన పంచాయతీ**

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని లక్ష్మీ నగర్ కు చెందిన ఓ బోర్ల దుకాణం వ్యాపారి మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నాడంటూ ఆరోపణలు చేస్తూ బుధవారం ఆ బోర్ల దుకాణం ఎదుట ఇద్దరు మహిళలు ఆందోళనకు దిగారు. వివరాల్లోకి వెళితే సదరు బోర్ల దుకాణం యజమాని పక్క దుకాణంలో పనిచేసే ఇద్దరు మహిళల తో పరిచయం ఏర్పాటు చేసుకుని, వారికి తరచూ ఫోన్లు చేయడం మొదలుపెట్టినట్లు సమాచారం. తనకు సహకరించకపోతే వారి ఫోటోలు వీడియోలు బహిర్గతం చేస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తుంది. అయితే



ఈ క్రమంలో ఆ మహిళలతో సదరు వ్యాపారి అసభ్యంగా మాట్లాడడంతో పాటు ఇతర చర్యలకు పాల్పడినట్లు బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే వ్యాపారి వేములవాడకు చెందిన ఓ మహిళతో ఫోన్ లో అసభ్యంగా ప్రవర్తించడంతో అతని కుటుంబ సభ్యులు వచ్చి వారి పద్ధతిలో మర్యాదలు చేసి వెళ్లినట్లు సమాచారం. అంతేకాకుండా మరికొంతమంది మహిళలతో కూడా సదరు వ్యాపారి అనుచితంగా ప్రవర్తించాడనే ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజా వ్యవహారంలో ఇద్దరు మహిళలు నేరుగా సదరు వ్యాపారి వద్దకు వెళ్లి ఇదేమి పద్ధతి అంటూ ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య కాస్త వాగ్వివాదం జరిగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న స్థానిక వన్ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టారు.

## ప్రమాదవశాత్తు రైతు మృతి

**సూర్య ఎండపల్లి**

అడవి పందుల గుంపు అడ్డు రావడం తో ప్రమాదవ శాత్తు ద్విచక్ర వాహనం పై కింద పడి రైతు మృతి చెందిన సంఘటన మండల ంలోని కొండాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది,ఎస్సై ఉమా సాగర్ కథనం మేరకు కొండాపూర్ గ్రామానికి చెందిన సంగ శ్రీనివాస్ (46) రోజు వారి లాగే ఉదయాన్నే గ్రామ శివారు లో ఉన్న పొలానికి నీళ్ళు పెట్టడానికి తన ఇంటి నుండి ద్వి చక్ర వాహనం పై బయలు దేరి , తిరిగి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో అడవి పందుల గుంపు అకస్మాత్తుగా



వచ్చి ద్వి చక్ర వాహనానికి బలంగా తగలడంతో రోడ్డు పై పడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు,మృతుని కుమారుడు విష్ణు వర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుని స్వగ్రామం ముత్తునూర్ కాగా కొండాపూర్ కు ఇల్లరికం రావడం,వ్యక్తి మృతి చెందడంతో స్వగ్రామంలో కూడా విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

## లేడీ అఘోరి అరెస్ట్

**సూర్య తంగళ్లపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వస్తున్న అఘోరీని పోలీసులు జిల్లా సరిహద్దులో అడ్డుకున్నారు.అఘోరి బుధవారం వేములవాడకు వస్తుందన్న ముందస్తు సమాచారం రావడంతో పోలీసులు జిల్లా సరిహద్దు అయిన తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామ శివారులో చెక్పోస్ట్ ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య అఘోరీని అడ్డుకున్నారు.నచ్చజెప్పి వెనక్కి పంపి ప్రయత్నం ఎంత చేసిన వినిపించు కోలేదు. దాదాపు గంటకు పైగా అగోరి హల్చల్ సృష్టించింది.మహిళా పోలీసులు,పోలీసులు అఘోరి కారులో నుండి కిందకు దిగకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఎంతకీ తన ప్రయ త్నం ఫలించకపోవడంతో కారు డోర్ లో నుండి చేతులు బయటకు పెట్టి బ్లేడుతో కోసుకునే ప్రయత్నం చేసింది. చివరికి కారు తప్పించే ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఒంటిపై బట్టలు లేకుండా కారులో నుంచి దిగిన మహిళ ఆగోరిని మహిళా పోలీసులు అడ్డుకొని ఒంటిపై గుడ్డలు కప్పి పోలీస్ వ్యాన్ లో వేసుకొని సిద్దిపేట వైపుగా తీసుకువెళ్లారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలుకు పటిష్ట కార్యాచరణ

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- పట్టణంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్**

**సూర్య- సుల్తానాబాద్**



ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలును మార్చి 31 లోపు పూర్తి చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష విస్తృతంగా పర్యటించారు. మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా పరిషత్ హై స్కూల్, ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో 1036 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఆమోదించడం జరిగిందని, మార్చి 31 లోగా ఫీజు చెల్లించేలా చూడాలని, 25% రీబెట్ లభిస్తుందని అన్నారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ అక్కడ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో జరుగుతున్న అదనపు తరగతుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, ఎమర్జెన్సీ కేసులు ఉంటే కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ ఓపి సంఖ్య పెరిగేలా చూడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుధ్య నిర్వహణ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ పరిశీలించి నిర్వహకులతో క్యాంటీన్ నిర్వహిస్తున్న తీరు మరియు క్యాంటీన్ సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, మండల విద్యాశాఖ అధికారి రాజయ్య, హెడ్మాస్టర్ శారద, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, వైద్యాధికారులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 20 లీటర్ల నాటుసారా పట్టివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట అటవీ ప్రాంతంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని మరియు జిల్లా టాస్క్ ఫోర్స్–పెద్దపల్లి వారి సంయుక్త ఆధ్వర్యంలో నాటు సారా తయారు చేస్తున్న వారిని పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు సంయుక్తంగా దాడులు నిర్వహించి సుమారు 20 లీటర్ల నాటు సారా పట్టుకుని సీజ్ చేయడం జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**-మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేయాలి -ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆర్జీ-2 ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మరొక విశిష్ట అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, సోనాలీ బైద్య, డిజిఎం (పర్సనల్)%ఽ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఎస్.కవిత, జి.కల్పన, జె.సునీతా హాజరై మాట్లాడారు. మగువ.. సృష్టికి మూలం. అవనిలో సగం.. ఆకాశంలో సగం.. కానీ అవకాశాలలో మగవాళ్ళతో పోటీ పడుతున్న కొన్ని రంగాలలో కాస్త వివక్షకు గురవుతున్నప్పటికీ దూసుకుపోతూ తమ సత్తాను నిరూపించుకుంటున్నారు. మహిళల యొక్క గొప్పతనాన్ని తెలియజేసేలా, మహిళా



సాధికారతకు పట్టం కట్టేలా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని, తల్లిగా, చెల్లిగా, భార్యగా, స్నేహితురాలిగా, కష్టాల సమయంలో ఆత్మీయ నేస్తంగా, ఉద్యోగ, వ్యాపారాల్లో తమకు తామే సాటిగా దూసుకుపోతున్న మహిళ యొక్క గొప్పతనం ఎంత చెప్పినా తక్కువే. అటువంటి మహిళల గొప్పతనాన్ని చెప్పుకోవటానికి మహిళా దినోత్సవం ఒక వేదిక అని ఏరియా సేవ అధ్యక్షురాలు బండి వనజ వెంకటయ్య అన్నారు. సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలను సాధిస్తున్నారని, మన సంస్థలో కూడా మహిళలు అన్ని విభాగాల్లో పని చేస్తూ తమ సత్తాను చాటుతున్నారని, అలాగే రాష్ట్రంలో కూడా ఎన్నో అత్యున్నతమైన పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని వారి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించాలని, సింగరేణి సంస్థలో కూడా మహిళా ఉద్యోగులు పెరుగుతున్నారని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థ స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా శిక్షణలు అందిస్తుందని వారు అన్నారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమం అతిథుల ప్రసంగాలతో, అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన మహిళలచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏజీఎం వర్క్ షాప్ ఎర్రన్న, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, డీజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం శ్యామ్ ప్రసాద్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, సేవా కో-ఆర్డినేటర్ బి.దేవరెడ్డి, ఆర్జీ-2 ఏరియాలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా మహిళలు, ఫ్యాకల్టీ మహిళలు మరియు 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలి.

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిమచ్చ రమేష్**

**సూర్య, కొత్తపల్లి......**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బార్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య కార్యకర్త సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్యా రంగానికి "॥30 శాతంలి" నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా రంగ ప్రాముఖ్యతను వివరించారు. సమాజం ముందుకు వెళ్ళాలంటే విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం వుందని అన్నారు. ధనిక రాష్ట్రంగా చెప్పుకునే తెలంగాణ, విద్యారంగంలో చివరి స్థానంలో వుందని తెలిపారు. ప్రజా పాలకులమని అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయొద్దని హితవు పలికారు. ప్రభుత్వ పాఠశాలల నిలిపివేసి,మౌళిక సౌకర్యాలు పెంపొందించాలన్నారు. రానున్న బడ్జెట్లో విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీ అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారావు వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి కేశ బోయిన రాము యాదవ్, జిల్లా నాయకులు సురేష్ ప్రవీణ్ రాజు పాల్గొన్నారు

## పాఠశాల సందర్శన

**సూర్య -పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాఘవపూర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాఘవపూర్ పాఠశాలను పాఠశాల విద్యా మండలి రిసర్స్ మరియు శిక్షణ సంస్థ టీం సభ్యులు గణపతి శర్మ, జి జగన్ మోహన్ లు సందర్శించారు . ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు, ఉపాధ్యాయ బోధన, ఎఫ్ఎల్ఎన్ సిసిఇ రికార్డ్స్, రిజిస్టర్స్ , లైబ్రరీ మరియు మధ్యాహ్న భోజనం మొదలైన అంశాలను పరిశీలించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అకాడ దమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డా. పీఎం షేక్ , జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వి హనుమంతు, పాఠశాల హెచ్ఎం ఎస్ సతీష్ బాబు, ఉపాధ్యాయులు డి లక్ష్మీ, శోభ, సిఆర్పి బి శ్రీలత పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి**

**సూర్య, హుజురాబాద్**



మహాజన నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ - 1, గ్రూప్ - 2 తదితర నియామకాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హుజురాబాద్ తహశీల్దార్ కార్యాలయం ఎదు రుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జీ తంగ ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే తెలంగాణలో ముందుగానే అమలు చేస్తామని, ఇప్పటికే ప్రకటించిన ఉద్యోగ నోటిఫికేషన్లలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి ప్రస్తుతం వర్గీకరణ లేకుండానే గ్రూప్ - 1, గ్రూప్ - 2 తదితర ఫలితాలను ప్రకటించటం అనేది మాదిగలను మోసం చేయటమే అవుతుందని విమర్శిం చారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల ఉద్యమం తీవ్ర రూపం దాల్చక ముందే ఉద్యోగ నియామకాలను వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు నిలుపుదల చేసి తర్వాత వర్గీకరణ ప్రకారం నియామకాలు జరపా లని డిమాండ్ చేశారు. దీక్షల్లో కూర్చున్న వారిలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ మాదిగ, ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు వేల్పుల రత్నం, కలవల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి ప్రభాకర్, బొద్దు సమ్మయ్య, కలకోటి సమ్మయ్య, కుమార్ పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరా పై దృష్టి సారించండి.

**- డిపిఓ వీర బుచ్చయ్య.**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



రాబోయే వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి సరఫరా పై స్థానిక అధికారులు ప్రత్యేక దృష్టి సారించా లని జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సూచించారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఇదిలాపూర్, జాఫర్ ఖాన్ పేట గ్రామపంచాయతీలలో రాబోయే వేసవి మంచినీటి సమస్య దృష్ట్యా తగు పరిష్కార మార్గాలు చూసుకోవాలన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ ఏఈ కళ్యాణ్, ఎంపీఓ కిరణ్ లతో కలిసి ఆయా గ్రామ పంచాయతీలను సందర్శించి ఉపరితల జల భాండాగారాలు మరియు మంచినీటి వనరుల పంపిణీ ఆధారాలు ను సందర్శించారు.మండల పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఈ పంచాయితీ ఆపరేటర్లు ఎంపిఓ కిరణ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం సూపరెంటెంట్ శ్రీధర్ లతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఇంటి పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్ మంచినీటి సమస్య పరిష్కారం డంపింగ్ యార్డ్ ప్రదేశాల నిర్వహణ గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణ 100% పూర్తికాని గ్రామపంచాయతీలపై అధికారులకు ప్రత్యేక సూచనలు సలహాలు చేశారు.

## కొండ దేవయ్య జన్మదిన వేడుకలు

**సూర్య, గన్నేరువరం**

గన్నేరువరం మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు బొడ్డు సునీల్ ఆధ్వర్యంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్య క్షులు కొండ దేవయ్య జన్మదిన వేడుకలు గన్నేరువరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధ్యక్షులు గంప వెంకన్న, సంఘం జిల్లా నాయకులు కటుకం తిరుపతి, మాజీ సర్పంచ్ నగేష్, మార్గం మల్లేశం, పుల్లెల రాము, కోలుపుల రవీందర్, వీరస్వామి, చిగురు అంజయ్య, గంప మహేష్, తిరుపతి, మంగరాపు లక్ష్మణ్, కయ్యం శ్రీకాంత్, బొమ్మ శ్రీను పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

**సూర్య, జమ్మికుంట రూరల్:**



యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జమ్మికుంట మండలంలోని మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నా విద్యార్థులకు బుధవారం ప్యాడ్లు, పెన్నులు, స్కెల్, విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఈఓ హేమలత హాజరై మాట్లాడుతూ చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని, విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని, 10 వ తరగతితోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు. అదే విధంగా పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో కరీంనగర్ జిల్లాలోనే జమ్మికుంట మండలం అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు. అదే విధంగా 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే విధంగా బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎగ్గటి సదానందం, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెన్నవేన రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గెటి కుమారస్వామి, ఉప్పుల సాంబశివ రెడ్డి, మ్యాకమల్ల అశోక్, మంగ అశోక్, పల్లకొండ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్, మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, పంజాల అజయ్, అమృత, శివ, పర్లపల్లి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంబుజా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఈకేవైసి మేళా

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 13 నుంచి 31 వరకు పట్టణంలోని అంబుజా గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో ఈకేవైసి మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏజెన్సీ యజమాని, తెలంగాణ ఎల్పిజీ డీలర్ల సంఘం అధికార ప్రతినిధి పివి మదన్ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట మండలాలు, పట్టణాల పరిధిలోని ఇండేన్ గ్యాస్ వినియోగదారులు తప్పక ఈకేవైసి చేసుకోవాలని సూచించారు. వినియోగదారులు ఆధార్, గ్యాస్ పేపర్ జిరాక్సులను వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అలాగే ఇండియన్ ఆయిల్ వెబ్ సైట్ లో సైతం ఈకేవైసి చేసుకునే అవకాశం సంస్థ కల్పించిందని తెలిపారు. ఈకేవైసి ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ పొందేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. అలాగే గ్యాస్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఐదు సంవత్సరాలకు మించి సురక్ష రబ్బరు ట్యూబులు వాడరాదని సూచించారు. కాలం చెల్లిన, నాణ్యత ప్రమాణాలు లేని రబ్బరు ట్యూబులను వాడినపుడు ప్రమాదాలు జరిగితే భీమా వర్తించదని తెలిపారు.

## ఐడియేషన్ బూట్ క్యాంప్ ప్రోగ్రాం ఇంటెన్షిప్ కు ఎంపిక...

**సూర్య- పెద్దపల్లి రూరల్**



పెద్ద పల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల కు చెందిన ఇద్దరు విద్యార్థి నిలు నికిత మరియు నవ్య పెద్దపల్లి కలెక్టరేట్ లో కలెక్టర్ ఆధ్వర్యం లో డీఆర్ డీవో, వీ- హబ్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఐడియేషన్ బూట్ క్యాంప్ ప్రోగ్రాం లో 12 వారాల ఇంటర్న్షిప్ కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. కె. లక్ష్మీ నర్సయ్య ఎంపికైన విద్యార్థి నిలను అభినందించారు. యువత ఆలోచనల కు మెరుగు దిద్దే లా చేసే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కలెక్టర్ కు , వీ - హబ్ యాజమాన్యానికి ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ.సతీష్ కుమార్, టాస్క్ ఇన్చార్జ్ మరియు కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్.సీ.హెచ్.మారుతి, అధ్యాపకులు డా. జీ.పురుషోత్తం, డా.ఏ.శాలిని, డా. సీ.హెచ్.తిరుపతి, బీ.మురళి, ఎం.ఏ.షుకూర్, డా. ఏ.నారాయణ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ఇసుక మాఫియా ను ప్రోత్సహించిందే బిఆర్ఎస్ నాయకులు

## -గత ప్రభుత్వంలో జరిగిన ఇసుక టెండర్ల మూలంగానే.... -మంత్రి శ్రీధర్ బాబు జోలికి వస్తే కబడ్దార్

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఇసుక మాఫియా ను ప్రోత్సహించింది బిఆర్ఎస్ నాయకులే అని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపు, మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కొంతమంది రామగిరి మండలంలోని టిఆర్ఎస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు ని ఉద్దేశించి మాట్లాడటం వారి అర్థం లేని ఆరోపణలు అని, వీటిని కాంగ్రెస్ పార్టీ పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలో ఇసుక రవాణాను ఆపాలని ప్రయత్నం చేస్తే అప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇసుక క్వారీల లీజు ఓనర్లు, కాంట్రాక్టర్లు కోర్టుకు వెళ్లి స్టే తీసుకు రావడం నిజం కాదా అని, ఆ స్టే తీసుకురావడంలో అందులో ఉన్న అప్పటి టిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు ప్రమేయం లేదా కోర్టుకు వెళ్లి స్టే తీసుకోవడం నిజమా కాదా దీనికి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఆనాడు ఇసుక



పాలసీలు తీసుకువచ్చి ఈ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా చేసి ఎంతో మంది ప్రాణాలు పోవడానికి, ఎంతో మంది కాళ్లు చేతులు పోయి మంచానికే పరిమితం కావడానికి కారణం ఆనాటి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా అని అన్నారు. మా నాయకుడు శ్రీధర్ బాబు అప్పుడు జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా ఓవర్ లోడ్ ఇసుక వల్ల రోడ్లు డ్యామేజ్ అయి ఒకే వే బిల్లు మీద దొంగతనంగా వేలకొద్ది అక్రమ ఇసుక రవాణా అరికడతామని మాట ఇచ్చాడని, ఆ మాట ప్రకారమే అక్రమంగా జరిగే ఇసుక రవాణాను అడ్డుకట్ట వేశాడని, ఓవర్ లోడ్ బండ్లను అరికట్టాలని, రోడ్లు డ్యామేజ్ కాకుండా అరికట్టాలని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు ప్రమాదాలు జరగకుండా లారీ యజమానులతో మాట్లాడి లారీల వేగం జనాభా ఉన్న కాడ మెల్లగా వెళ్లాలని సూచించారని, అవసరమైతే పోలీస్ చెకప్ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు అందచేశారని తెలిపారు. ఒకవేళ మీకు అక్రమాలు జరిగినట్లు అనిపిస్తే మీరు అడ్డుకోవచ్చు అని పేర్కొన్నారు. అనవసరమైన లేనిపోని ఆరోపణ చేస్తే జనం చీకొడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపు, మంథని అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, కోరుకొప్పుల నీరజా తులసి రామ్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ఎల్లే శశిరేఖ రామ్మూర్తి, మైదం భారతి వరప్రసాద్, గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, రామగిరి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ దేవ రామస్వామి, బంకు మల్లేష్, పొన్నం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అడవిపదిరా గ్రామ కమిటీ నియామకం....

## - గ్రామ అధ్యక్షులుగా బాజిరెడ్డి రాజు



**సూర్య వీర్నపల్లి**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు మ్యకల పరశురాం సూచన మేరకు వీర్నపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పరమాల మల్లేశం యాదవ్ ఆధ్వర్యంలో అడవిపదిరా కమిటీ ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరమల మల్లేశం యాదవ్ మాట్లాడుతూ.. బీసీలు నూటికి 60 శాతం ఉన్న విద్య ,ఉద్యోగ, రాజకీయాల్లో తమ వాటా తమకు దక్కేవరకు పల్లె పల్లెనా బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి బీసీల హక్కుల సాధన కోసం కృషి చేయాలన్నారు. మన పిల్లల భావితరాలు బాగుండాలంటే బీసీ రిజర్వేషన్ బిల్లు గ్రామ గ్రామాన బీసీ ఉద్యమం చేపట్టాలన్నారు. అడపదిరా గ్రామ శాఖ అధ్యక్షులుగా బాజిరెడ్డి రాజు, ఉపాధ్యక్షులు చింతలటనము లక్ష్మీరాజ్యం, కొమ్ము లచ్చయ్య, ప్రధాన కార్యదర్శిగా కొమ్ము తిరుపతి, కోశాధికారిగా కంచర్ల రమేష్, సలహాదారులుగా తిప్పవరం భాస్కర్, సుతారి లక్ష్మీరాజం, కార్యవర్గ సభ్యులు రాధారపు బాలకిషన్, పొన్నం చిరంజీవి, రదరాపు వినయ్ నియామకం అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర్నపల్లి శాఖ ఉపాధ్యక్షులు చీరల శ్రీనివాస్, సలహాదారులు దేశరాజు సత్తయ్య, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బడ్జెట్లో బీసీల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలి

## -కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి .

**సూర్య కొత్తపల్లి......**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు అధిక మొత్తంలో నిధులను కేటాయించి బీసీల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి తెలిపారు. చాలామంది బీసీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాపార రంగాలలో బీసీలను రాణించే విధంగా బీసీలకు రుణాలు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక నిధులు బడ్జెట్లో కేటాయించాలని కోరారు. బిసి విద్యార్థులు ,యువతను ఆదుకునేందుకు బీసీ భరోసా లాంటి పథకాలను పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్లాలని అలాంటప్పుడే బీసీల అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు.

# ఆర్జీ-2 లో క్వార్టర్ల కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 జిఎం కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. గత వారం రోజుల క్రితం జరిగిన క్వార్టర్స్ కౌన్సిలింగ్ లో క్వార్టర్ తీసుకొని వారం రోజులైన ఫోటోలు ఇవ్వకుండా ఉన్న వారి క్వార్టర్స్ ను క్యాన్సల్ చేసి సీనియారిటీ ప్రకారం క్వార్టర్ల అలాట్ చేయడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో 32 మంది ఉద్యోగులు హాజరై కౌన్సిలింగ్ కి 20 మంది హాజరై క్వార్టర్లను తీసుకున్నారు. ఈ విధానం ద్వారా మళ్ళీ క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించే వరకు క్వార్టర్ రాని ఉద్యోగులు వేచి చూడకుండా వారం రోజుల సమయంలోనే క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) %ఽ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు శరీరక దృఢత్వం ఉండాలి.

## - గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి

**సూర్య గంగాధర**



విద్యార్థులకు చదువుతోపాటు శారీరక దృఢత్వం ఎంతో అవసరమని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి అన్నారు. గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలోని సరస్వతి విద్యాలయం ఒకినోవా మార్చల్స్ ఆర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే ప్రోగ్రాంలో విద్యార్థులకు కరాటే బెల్టులను ప్రధానం చేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ బాలికలకు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కరాటే ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఒత్తులు కూడా తగ్గుతాయి అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో ఎదిగి తల్లిదండ్రుల కలలు సహకారం చేయాలన్నారు. బెల్టుల ప్రధానోత్సవం లో పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థులు పాల్గొని వివిధ స్థాయిలలో ప్రతిభ కనబరిచారు.. బెల్టులతో పాటు ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మిట్టపల్లి రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాల అన్ని రంగాలలో నైపుణ్యతో కూడిన శిక్షణను ఇస్తున్నామన్నారు. కరాటే పరీక్షల నిర్వాకుడు వసంత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మిట్టపల్లి మాధవి, కరాటే శిక్షకుడు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

# భవిత ఫౌండేషన్ వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

**సూర్య కొత్తపల్లి**





సప్తగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మండల రామస్వామి 76వ జన్మదినం సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దాదాపు 40 మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండ మంచిరెడ్డి ,అన్నమనేని శ్రీనివాస్ ,గడప కోటిష్ కుమార్, శ్రీహరి రెడ్డి ,సత్యనారాయణ, రాజు, కానుగంటి రమణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 లో ఉద్యోగం సాధించిన రాకేష్ కు గౌడ సంఘం సన్మానం

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని అనంతగిరి గ్రామా నికి చెందిన గొట్టిపర్తి రాకేష్ గౌడ్ గ్రూప్ 2 ఫలితాలలో 24వ ర్యాంకు పొందిన నేపథ్యంలో మండల కేంద్రంలో గౌడ సంఘం శాలువాతో సన్మానించి సత్కరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాకేష్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అకాంక్షించారు. సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఇల్లంతకుంట గౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ఉపాధ్యక్షుడు అంతటి రమేష్, ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, సంఘం కోశాధికారి ముంజ భాస్కర్, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బండారి సత్తయ్య, సభ్యులు కొయ్యడ లింగయ్య, ముంజ భూపతి, బండారి రాజు, సుధ గోని నాగేంద్ర, అంతటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపిల్ కిడ్స్ పాఠశాలలో పేరెంట్స్-డే కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో నేడు గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి యొక్క నానమ్మ, తాత మరియు అమ్మమ్మ, తాతయ్యలు పాఠశాల విచ్చేసి వారి యొక్క మనుమలు, మనవరాళ్లను ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థి, విద్యార్థులు వివిధ రకాల ఫుడ్ ఐటమ్స్ ను తీసుకొని వచ్చి పాఠశాల ఆవరణలో సేల్ చేయడం జరిగింది. వీటి ద్వారా వచ్చినటువంటి డబ్బులను పేదవారికి అందించడం జరుగుతుందని పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ పేరెంట్స్ 30 జంటలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థి, విద్యార్థులు వారి యొక్క గ్రాండ్ పేరెంట్స్ ను గౌరవించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, జేబా, చామంతి, ప్రియాంక, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ బి ఐ డిజిటల్ పేమెంట్స్ పై అవగాహన వారోత్సవాలు.

**సూర్య. ఇల్లంతకుంట.**

ఆర్ బి ఐ డిజిటల్ ఫెమెంట్స్ వారోత్సవాలపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగహన కల్పించారు. అవగాహన వారోత్సవం' లో భాగంగా మండల కేంద్రమైన తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఇల్లంతకుంట బ్రాంచ్ వారిచే విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ ఎం.రమేష్ యాదవ్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల ద్వారా బ్యాంకింగ్ సౌకర్యాలను ప్రజలు చాలా సులభంగా, వేగంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల సమయం లో మోసపోకుండా ఉండడానికి సైబర్ సెక్యూరిటీ గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఎస్ ఎం బి లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూపించాలి

- బిఆర్ఎస్ ప్రభుత్వం లోని అభివృద్ధి - గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంది?
- బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పేందుకు మేము సిద్ధం
- కాంగ్రెస్ పార్టీ నాయకులకు సవాలు విసిరినా చల్మెడ
- ఆయన నివాసంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**సూర్య వేములవాడ**



బిఆర్ఎస్ ప్రభుత్వంలోని వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి జరిగిందని నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు.గత పదేళ్ళలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చెప్పేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, గత 15నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన అభివృధి పనులను తెలపాలని బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు కాంగ్రెస్ నాయకులకు సవాలు విసిరారు. బుధవారం వేములవాడ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విలేకరులకు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సాయంతో నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, వాటి ప్రస్తుత పరిస్థితిని క్షుణ్ణంగా వివరించారు. ఈ సంద ర్భంగా చల్మెడ మాట్లాడుతూ గత 50ఏండ్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ చరిత్రలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని మండిపడ్డారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాట అయ్యాకే, బి.ఆర్.ఎస్ పార్టీ అధికారం చేపట్టాక సీఎం కేసీఆర్ నాయకత్వంలో జిల్లాలోని అప్పర్ మానేర్, మిడ్ మానేర్, లోయర్ మానర్ లను పునరుద్ధరించి ఒక్క ప్రాజెక్టు కింద లక్ష ఎకరాల నీరు అందించేందుకు కృషి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని 40కిలోమీటర్ల మానేర్, 27కిలో మీటర్ల మూలవాగులపై 24చెక్ డ్యాంలు కట్టి కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసినట్లు గుర్తు చేశారు. 2006లో ప్రారంభమైన మిడ్ మానేర్ ను కాంగ్రెస్ పార్టీ పెండింగ్ లో పెడితే కేసీఆర్ నాయకత్వంలో రూ.1500కోట్ల పైచిలుకు నిధులతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. తమపై అసత్య ప్రచారాలు మానుకొని నియోజకవర్గంలోని ప్రధాన సాగునీటి రంగంలోని కలికోట సూరమ్మ చెరువు, మల్కపేట రిజర్వాయర్, అప్పర్ మానేర్ ల పెండింగ్ పనుల్ని పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజన్న ఆలయ అభివృద్ధి చేయాలని, మిడ్ మానేర్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్నికి, మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లను కోరుతున్నట్లు తెలిపారు. చిల్లర రాజకీయాలు, బి.ఆర్.ఎస్ ను బదనం చేసే పనులు మానుకొని ప్రజల త్రాగు నీరు, సాగునీటి సమస్యలు తీర్చితే తామే కాంగ్రె స్ నాయకులకు ఘనంగా సన్మానం చేస్తామని తేల్చి చెప్పారు. చెప్పిన పనులన్నీ కాగితాలకే పరిమితం చేయకుండా పూర్తి చేసేలా శ్వేత పత్రం విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. పనులన్నీ చేయకపోతే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల్లోకి వెళ్లి వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రశ్నించేలా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి, తుల ఉమా, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్ మాధవి, నిమ్మచెట్టి విజయ్, గోలి మహేష్, సిరిగిరి చందు, ఆకుల గంగారం, స్వరూప,సత్తిరెడ్డి, చిలక పెంటయ్య, గోసుల రవి సంధ్యారావు, జ్యోతి,కటకం మల్లేశం తోపాటు తదితరులు ఉన్నారు.




## బర్రెల షెడ్డు లో మంటలు చిలరేగి పాడి బర్రెలు గాయాలు

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో పాడి రైతు కిరల్ల వెంకటేష్ బర్రెల షెడ్డు లో ప్రమాదవశాత్తు మంటలు చిలరేగి షెడ్డులో మూడు పాడి బర్రెలు దొడ్డి సగం వరకు కాలడంతో రైతు తండ్రి రాజయ్య బర్రెల షెడ్డు వద్ద ఉండడంతో షెడ్డులో బర్రెలను కాపాడి చుట్టుపక్క రైతులు గ్రామస్తులు వచ్చి మంటలు ఆర్పగా అప్పటికే షెడ్డు పూర్తిగా కాలిపోయింది.కాలిన బర్రెలకు కరీంనగర్ డైరీ అత్యవసర వైద్య అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిగా కాలిన బర్రెలకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా రైతు వెంకటేష్ మాట్లాడుతూ ఉదయం షెడ్డు వద్దకు వచ్చి వాటికి నీళ్లు పెట్టి వెళ్లి వచ్చేసరికి బర్రెల షెడ్ పూర్తి కాలిపోయిందని దాంట్లో ఉన్న వస్తువులు మిషిన్లు దానా సంచులు సగం వరకు బర్రెలు గాయాలతో కాలాయని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అలాగే పాడి రైతులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



## యాసంగిలో ఆరుతడి పంటల దృష్టి సారించాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం**

**సూర్య రుద్రంగి**

యాసంగిలో రైతులు ఆరుతడి పంటల దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం అన్నారు. బుధవారం రుద్రంగి మండలంలోని పంటలను జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో ముందస్తుగా వరి పంటను నాటుకున్నట్లైతే వరిలో ఆఖరి దశలో నీటి ఎద్దడి నుండి కాపాడుకొని అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆరుతడి పంటలు పండిస్తూ అధిక లాభాలు పొందుతున్న మానాల గ్రామానికి చెందిన రైతు జక్కు మహేష్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రైతులు వరికి ప్రత్యామ్నా యంగా ఆరుతడి పంటలు సాగు చేసుకొని తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలు సాగు చేయవచ్చని సూచించారు. ఆరుతడి పంటలలో డ్రిప్, స్ప్రింక్లర్లను ఉపయోగించి నీటి వృధాను తగ్గించి రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎఓ దుర్గరాజు, మండల వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, విస్తరణ అధికారులు జ్యోతి, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలి

**- అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రుణ లక్ష్యాలను సాధించేందు కు బ్యాంకర్లు సహకరించా లని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా సమన్వయ కమిటీ డిసెంబర్ త్రైమాసిక సమీక్షా సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ నిర్దే శించిన రుణ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకర్లు సహకరించాలని అలాగే ప్రభుత్వ పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించరాదని ఆమె అన్నారు. గత త్రైమాసికంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో తీసుకున్న నిర్ణయా లకు అనుగుణంగా జరిగిన పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్డీఓ పృథ్వీ, వివిధ శాఖల అధికారులు రాజ్ కుమార్, డాక్టర్ బి నరేష్, డాక్టర్ కిషోర్, బ్యాంకుల వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య పెగడపల్లి**



మండలంలోని బతికేపల్లి గ్రామంలో అతి వేగంతో కారు ముగ్గురిని ఢీ కొట్టిన ప్రమాదములో గాయ పడి చికిత్స పొందుతున్న గ్రామానికి చెందిన సయ్యద్ సర్వర్ పాష 55 చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై రవికిరణ్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 10రాత్రి సయ్యద్ జాకీర్, సయ్యద్ సర్వర్, లెక్కల విజయ అనే ముగ్గురు గ్రామంలో నడుచుకుంటూ వెళ్తుండగా ఎదురుగా ఓ కారు అతి వేగంతో ఈ ముగ్గురిని ఢీకొనగా, వీరి ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు గమనించి ఈ ముగ్గురిని ఆసుపత్రికి తరలించారు. ఈ ముగ్గురిలో సయ్యద్ సర్వర్ బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. బతికేపల్లిలో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి వెళ్తున్న పంగ రాజయ్య కారు ఆ జాగ్రత్తగా అతి వేగంతో నడిపి కారుతో ముగ్గురికి ఢీ కొట్టినట్లు తెలిపారు. సయ్యద్ జాకీర్ పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.ముగ్గురిలో సయ్యద్ సర్వర్ పోస్ట్ మ్యాన్‌గా విధులు నిర్వహిస్తూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే సర్వర్ మృతి చెందడం తో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో పీఎం శ్రీ స్వచ్ఛ పక్వాడ

**సూర్య బీర్పూర్**




బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జపాక సుదర్శన్ ఆధ్వర్యంలో బుధవారం పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది, ఇందులో విద్యార్థులచే స్వచ్ఛ పక్వాడ ప్రతిజ్ఞను నిర్వహించడం జరిగింది, అనంతరం స్వచ్ఛపక్వాడకు సంబంధించిన వస్తువులను పాఠశాలకు కొనుగోలు చేసి వాటి గురించి విద్యార్థులకు అవగాహన చేయడం జరిగింది, ఇందులో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ కవర్లు సంచులు నిషేధము, చేతుల పరిశుభ్రత ఆరోగ్య భద్రత,పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత,మొక్కలు నాటడం సంరక్షణ, వీటి గురించి అవగాహన చేయడం జరిగింది, అనంతరం “క్లీన్ ఇండియా– గ్రీన్ ఇండియా”” క్లీన్ హాండ్స్ –సేఫ్ హాండ్స్”విద్యార్థులచె నినాదాలు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు యం.రమాదేవి, భోగ నాగరాణి, బి.స్వరూప,బి లలిత, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నేరం

**- జిల్లా వైద్యాధికారి రజిత**

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రజిత ఆధ్వర్యంలో (పీసీపీ ఎన్ డి టి)గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం అనే కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ముస్తాబాద్ మండల కేంద్రంలో తిరుమల నర్సింగ్ హోమ్ స్కాన్ సెంటర్‌ను, పీపుల్స్ హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయడం జరిగినది, తని ఖీలు గుర్తించబడిన లోపాలను రికార్డులను ఫామ్ ఎఫ్ ఆడిట్లను పరిశీలించి సరి చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు, రేడియాల జిస్టులకు వివరించడమై నది. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, డిప్యూటీ డెమో రాజకుమార్, బాలయ్య, షీ టీం కానిస్టేబుల్ రమాదేవి, డిఇఓ మహేష్ పాల్గొన్నారు.